ఇండియా నేపాల్‌కు రు. 18 కోట్ల మేరకు సహాయపడుతున్నది. కాని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో తోడ్పడుతున్నది. గండకీనది ప్రాజెక్టును ఈ రెండు దేశాలు సమిష్టిగా నిర్మించుకుంటున్నాయి. ఉభయ దేశాలమధ్య వాణిజ్య సంబంధాల క్రొత్తప్రాతిపదికపై ఏర్పరచుకొనడానికి త్వరలోనే ఒక ఒప్పందం చేసుకోబడనున్నది. నేపాల్ తన విదేశీ మారకపు ఖాతాను వేరుచేసుకొంది. తనవిదేశీవ్యాపారంపై తానే పూర్తి కంట్రోల్‌ను వహింపదలుస్తున్నది. నేపాల్ అభివృద్ధిని పుంజుకొనటానికై చేస్తున్నకృషిలో భారతదేశ సహాయసహకారాలు సర్వదా వుండగలవు.

పాకిస్తాన్‌లో క్రొత్తగా ఏర్పడిన కౌన్సిల్‌ల ప్రతినిధులు 80 వేలమంది ప్రసిడెంట్ అయూబ్‌ఖాన్‌పై సంపూర్ణవిశ్వాసాన్ని ప్రకటించారు. పాకిస్తాన్ సుప్రీంకోర్టు జడ్జి షహాబుద్దీన్ అధ్యక్షతన పదకొండుమంది సభ్యులతో ఒక రాజ్యాంగ నిర్మాణకమిటీ ఏర్పరచబడినది. ఇది 1958 అక్టోబరులో రద్దుచేయబడిన రాజ్యాంగానికిమారుగా క్రొత్తరాజ్యాంగాన్ని సృష్టించగలదు. పాక్‌అధ్యక్షుని మాటలలో చెప్పాలంటే ప్రజాస్వామికంగా ఆచరణయోగ్యంగా ఎక్కువ వ్యయభారంతో కూడుకొనకుండా ఈ రాజ్యాంగం వుండాలి. ఇది వుత్తమమైన ముస్లింలుగా పాకిస్తాన్ ప్రజలు మనగలిగేలా చేయాలట. ఈతని అభిప్రాయం స్పష్టంగా ఇస్లాం రాజ్యాంగాన్ని సృష్టించడమై యున్నది. అయితే తూర్పుపాకిస్తాన్‌లోని ముస్లిమేతరులగతి ఏమిటి? ఇట్టి రాజ్యాంగం వారికి నష్టకారి కాదా?

అయూబ్ సైనిక పరిపాలన వచ్చిన తర్వాత అన్ని రాజకీయ పక్షాల అందరు రాజకీయ నాయకులనోళ్లు నొక్కబడ్డాయి. ఈ విధంగా రాజకీయ పార్టీలనన్నిటినీ అణచి తన అధికారానికి తిరుగులేకుండా చేసుకొన్నాడు అయూబ్‌ఖాన్. పాశ్చాత్య దేశాలను బోలిన ప్రజాస్వామిక విధానం తమదేశానికి తగ దని ఈతని సిద్ధాంతం. అసలు ప్రజాస్వామిక ఎన్నికలనేవి పాకిస్తాన్‌లో ఎన్నడూ జరుగనేలేదు; పాకిస్తాన్ ప్రజలు వానిని చవిచూడనేలేదు. పాకిస్తాన్ నాయకులు మంత్రిపదవులకై కీచులాడుకొనడంతోనే సరిపోయింది. అయితే ఈ నియంతృత్వానికి ముందుగూడా కొంత అభివృద్ధిని అక్కడి పరిపాలకులు సాధించకపోలేదు. ఇంతకూ అసలు రాజ్యాంగ మనేదే లేనపుడు ఏదో ఒక రాజ్యాంగం వుండటం గ్రుడ్డిలో మేలుకాదా? నియంతృత్వం క్రిందనైనా పాకిస్తాన్ అభివృద్ధిగాంచడం, ఇండియా-పాకిస్తాన్ సంబంధాలు బాగుపడడం అంతా కాంక్షిస్తున్నారు.

★

కేయూస్ కథ




నేనూ భద్రమూ కూచుని కాస్సేపు బీడీలు వెలిగించి ఒకళ్ళ మొహాన ఒకళ్లం పొగ ఊది తరవాత పుస్తకాల అమ్మకాలు చూడటం మొదలుపెట్టాం.

"భద్రం?"

"గురో?"

"మన 'ఆవుకు తోకుంటుంది' ఎన్ని కాపీలు అమ్మినై?"

"మూడేలు."

"వొండ్రుఫుల్, భద్రం, వొండ్రుఫుల్. మన 'స్ఫూర్తిన్క్ యేట'కు ఎవితెం ట్లంతా డబ్బుమీద చెక్కులు పంపారా?"

"పంపిస్తూ, పంపిస్తూ ఉన్నారు, గురో. ప్రింటు రేపటితో ఎత్తేస్తారుట. పై పుస్తకంపేరు అట్టలోపల ఎయ్యటానికి రాసి పంపిమంటున్నాడు ప్రెస్సాయిన."

"అతోశ్మి, అతోశ్మి' కొత్తప్లాటే ఆలోచించలేదు, భద్రం!"

"అదెంతసేపు, గురో? నాలుగు కూలూలు అల్లేశామంటే ప్లాటు కుదిరిందన్నమాటే!"

నేను విచార నదిలో మునిగి అడుక్కు పోయాను. మా ఊరిపక్క బుడమేట్లోనన్నా ఈతలు కొట్టాను గాని, ఈ విచారనదిలో ఈదటం చాతగావటం లేదు.

"ఆ రోజులే మంచివి, భద్రం," అన్నాను పెద్ద హూర్పు లాగి.

"ఏ రోజులు, గురో?"

"అప్పుడే మరిచావా? మెట్లమీ

టి. వి. శంకరమ్

టకటక — సబ్బూ, సూపరూ మనని ట్రంకు చెయ్యటం — నే నా డిటెక్టివు క్లబ్బు కెళ్ళిన రోజు — హంతా ఏదో జనమల్లే ఉంది. ఇప్పు డంతా క్లూలు పోగుచెయ్యటం, నువు గోకి పారె య్యటం —! నిజమైన అంతకు లేరి? హపరాద పరిశోధ నేది?''

''ఇదే బాగుందిలే, గురో! మన పందుములుపు బీడీ కొట్టాయన అవు పించాడు. 'ఏందయ్యా, చిత్తిరం? మామీద బొత్తిగా శీతకన్ను యేసి నావే?' అన్నాడు. 'ఏంది కత?' అన్నా. 'మీ కేయాజుగారి పుత్తకం వాకూ్కడా ఓటి ఇప్పియరాదెట్టా?' అన్నాడు. 'ఏఁవిస్తావూ?' అన్నా. 'అయిజ్జేసుకో', అన్నాడు. 'పదికి తగ్గఁవే!' అన్నా. 'బొత్తిగ బకాౄ్క ణ్ణయిపోతినే! నిన్నైతే ఇచ్చేపనే గాని, ఒక వెయ్యి బీడీలు కొను క్కొచ్చా. డబ్బు తక్కువగా ఉండది,' అన్నాడు. నా అంతట నేనే ఒకప్లాశేసి గీకి పారేద్దామా అనుకున్నా. కాని మళ్ళీ మీ పేరు కాస్తా పాడయిపోతుం దవి అనుమానించా!''

దీనికి ఏమనాలో ఆలోచించేటం తలో ఒక పెద్ద ఉరుము ఉరిమి ఒక మేఘం లోపలికి వచ్చింది. అంటే.... 'ఏఁ వల్లుఢోవ్!' అని కేక పెడుతూ, కుంటుకుంటూ గవరయ మాఁవ వచ్చాడు.

''ఏం, మావా? కనబడి శానాళ్ళాయె!'' అన్నా.

''ఆ ప్లీడరింటి గోడమీదిగా గెంతటంలో కాలు కాస్త జవికిందిలే, అల్లుడా. ఆ కుర్ర కొర్నా పెదవ నేను పదరా అన్నప్పుడు బయల్దేరక పడగ్గదిలోకి దూరాడు.... పాపం, అడిగతే వయిందో! పిల్లనాయాళ్ళకు ఉబలాటవేగాని టయిఁవు గ్యానం తక్కువలే, అల్లుడా.....ఏం చిద్రఁవయ్యా, ఎగస్ట్రా యాపాలేస్తుండావా? మీ పని వాటంలే,'' అన్నాడు గవరయ్య మావ చతికిలబడుతూ.

''ఏం వాటంలే, మాఁవా? పుస్తకా లేస్తున్నాంగా, మోత! మోతనుకో! పుస్తకంచెల్లగా పుస్తకం, పుస్తకం చెల్లగా పుస్తకం.... ఇప్పటికి రెండుపుస్తకా లేశాం. చెరొక పదీ సంపాయించుకున్నాం,' అన్నాడు భద్రం.

''హో—య్!'' గురవయ్యమావ ఇల్లదిరేట్టు నవ్వాడు. ''పదా?'' అన్నాడు కళ్లు తుడుచుకుంటూ.

''నువు నవ్వుతావుగాని, మాఁవా, పుస్తకం మూడేలు, నాలు గేలు వారం లోపల పైసలా అయిపోతున్న దనుకో. అట్ట ప్రెస్సునించి కాపీలు తీసుకోవటం ఇట్ట కాటా యేసి అమ్మె యటం! శాంప్లీ కాపీకూడా లేకుండా పోయిందశేనమ్ము!'' అన్నాడు భద్రం.



''మరి నీ డిటెక్ప నేమాయె?'' అన్నాడు గవరయ్య మావ నాకేసి మిసాలతో చూసి.

''తప్పు భద్రందే, మావా! అంతకుల్ని పట్టుకోవటం మనకు గిట్టుబాటు కాదన్నాడు.''

''ఆయ్!''

''కేసులు పట్టమని మన నెవరన్నా పిలిస్తేనే అంతంతమాత్ర మన్నాడు.''

''ఆయ్!''

''ఒకేల అంతకుణ్ణి తరిమిపట్టినా వాణ్ణి ఏం చెయ్యాలో మనకు తెలవదన్నాడు.''

''సూడో, అదే యెర్రిమాట! నువు అంతకుణ్ణి పట్టాలేగాని ఎంత డబ్బయినా రాల్తది. 'ఇదుగో, నిన్ను పోనిస్తే ఏవిస్తావ్?' అంటే ఆ యాలాంపాటంతా ఆడే పాడేస్తాడుగా!... అయినా, సూడో! ఇప్పుడు నీ అంతకుడంటే ఏవి టనుకుంటుండావో, అల్లుడా! అంతా సవిన్పనుకో సవిన్పు!''

''అదెట్టా, మావా?'' అన్నాను హాత్యాశ్చర్యంతో. ఈ సయించు సంగతి నే నెన్నడూ విననే లేదు.

''ఇదిగో, సూడో! నేనే ఉండా ననుకో, నన్ను డిటెక్టివు నా కొడుకు పట్టమనో!''

''పట్టలేడేం?''

''ఆ డబ్బంరం గాదనుకో! అంతా సవిన్పు! నే నేం జేస్తానో తెలుసా?



నన్ను గుర్తించలేదాండి, ఆ రోజు పాకశాస్త్రం అమ్మానుగా. అజీర్ణ మాత్రలు తెచ్చానండీ ఈ రోజు.

---

ఆడియెన కాడి తే ఓమంద్రగబ్బనొదుల్తా, సూడో, ఆశు కారెక్కి నాకోసం అమరావతి కెల్లనీగాక ఆ మంద్రగబ్బ ఆ డెంటపడి ఆ డెక్కడాగితే అక్కడ లటుక్కున కాశేస్తది. దాంతో వాడు ఖాలీ!''

''అబ్బా!'' అన్నా.

''అదెట్టాగని అడుగో! అది నిజమైన మంద్రగబ్బ అనుకుండావా? పొట్టిది! ఒక చచ్చిన మంద్రగబ్బ తీసుకో, ఇంత సూదంటురాయి తీసుకుని మూడు పుటాలేసి బస్మంచెయ్యి. చచ్చిన మంద్రగబ్బకు దాన్ని పూసి డిటెక్టివు కారులో యెల్లేదారిలో

వొదిలెయ్యి. కారులో యినువుంటది, మూడో అది ఆకర్షించనున్నా. మంద్ర గబ్బ అదేమైన కారెంబడి పరిగెత్తి డిశెక్టివు నా కొడుకును లటుక్కున కాశేస్తది. అయిందా ?"

"ఆయ్ !" అన్నాను హాశ్చర్యంగా.

"డిశెక్టివుగాడు ఓ గదిలో కూకుంటాడా ? ఆడి గది కప్పులో — అదేందీ? టెలిస్కోపా, రేడియోఫోనా ?— అది పెట్టేస్తా. అదేం జేస్తదీ ? ఆడు అనే మాటలన్నీ పోకసుజేసి గొట్టంలోంచి నా దగ్గిరికి పంపిస్తది ! ఇంకేవుందీ ? ఆడి ఆట కట్టే !"

"అబ్బా" అన్నాను మళ్ళీ.

"ఇప్పుడు సవిన్స ఎక్కడ ఎవరు జెప్పుకున్నా మహ శెర్దగా యింటుంజాలే, అల్లుడా ! సూడో, మనిషి చచ్చినాక అరగంట దాకా పేణం పోకుండా ఉంచొచ్చుట. ఇంకేవుందీ ? డిశెక్టివు నా కొడుకు సచ్చాడన్న మాటే. ఒకణ్ణి గుండేసి కొట్టి సంపేసి ఆడికి ఇంజకసనిచ్చేసి నా దారిన నే పోతా. గుండేసిన సప్పుడిన్న రిక్సా వాడు గోడకింద డిశెక్టివు కోసంకని పెట్టుకుని అట్టనే ఉంటడు. వాడి సేతి గడియారంలో సరిగా ఏడూ ఇరవై రెండుముక్కా లయుంటిది. ఆయ్ ? తరవాత ఏడూ ఇరవై ఆరుంగాలుకు నేనా పక్క సందుగా పోతుంటే చించెట్టు కింద నిలబడి సూసిన ఆకుపచ్చ సీరె మడిసి చించెట్టుక్రింద అట్టనే నిలబడి సేతి గడియారం సూసుకుని డిశెక్టి వెప్పుడొస్తడా అని సూస్తూంటది.

"రాత్రి తొమ్మిదిన్నరేల డిశెక్టివు పూటుగా, కాపీ తాగి, పూటుగా అమ్మాయిని వాశేసుకుని కేసు యిప్పటాని కొస్తడు. ఆయ్ ? ఇంకేం, గోడకింద రిక్సావాడు డిశెక్టివును సూత్తానే, 'ఏడూ ఇరవై రెండుమ్ముక్కాలు !' అని సెప్పేసి టీ నీల్లక్కూడా డబ్బులడక్కుండా, రోజెల్లా బాడిగలు పోగొట్టుకుని, గుడిసెకు రిక్సా యీడ్సుకుపోయి, డొక్కలో కాళ్లెట్టుకుని తొంగుంటడు. ఆయ్ ? పక్కసందులో చించెట్టుకింద ఆకుపచ్చ సీరెగట్టిన కూతురు, 'ఏడూ ఆరుంగాలు ! బుర్రమీసాలు! ఒకకాలు కాస్త జవుకు,' అని సెప్పేసి ఇంటికెల్లిపోయి రాజేసి, ఆలిస్యంగా ఇంటికొచ్చినందుకు మొగుడిచేత తన్నులు తింటది. ఆయ్ ?

"సివర కేవవుద్దీ ? అమ్మాయి మారేసాలేసుకుని గుంటకల్లూ. సెదల వాడా అంతా తిరిగి ఏందేందో రాసుకొస్తుంది. డిశెక్టివు దాన్ని వాశేసుకుని ఆ రాసుకొచ్చిందంతా చదువుకుని, టెలిఫో నెత్తి ఇనస్పిటరుతో, 'ఈ పనిచేసింది ఎల్లమందో, ఆరు




ముగవో అని మీరు పొరపాటు పడుతున్నారల్లే ఉంది. ఇది గవరయమావనే అవటా అని చెప్పేస్తాడు. కాని ఏం లాబం ? గవుర్మెంటు సరిజెనొచ్చి అత్య జరిగింది ఏడు యాబై రెండుంగాలు కని చెప్పేస్తాడు. ఏడూముప్పైకి ఎనిమిదికీ మద్దె గవరయ మావ ఎక్కడుండాశూ ? అల్లుడితోనూ బద్రంతోనూ బాతాకానీ కొడతా ఉండాడు! ఇంకేం కేసూ ? పైసలా ! డిశెక్టివు ఖాలీ !.... అన్నట్టు ఎనిమిదికొట్టిందా, అల్లుడా ?"

గవరయిమావ ఆ మాట అడుగుతుండగానే గడియారం ఎనిమిది కొట్టింది.

గవరయ మావ లేచి నిలబడి, "యెల్లొస్తా, అల్లుడా ! నాకోసం యెవరన్నా వొస్తే అరగంటమించీ ఇక్కడే ఉండి, అట్లగుడికేసి యెల్లానని సెప్పో!" అంటూ కుంటు కుంటూ వెళ్ళిపోయాడు.

ఆలోచిస్తున్నాను. సయించు డిశెక్టివు.



'వేడిగా ఇడ్లీ, దోసె, పూరి ఉన్నయ్, తాజా స్వీటు ఉంది. ఎంకావాలి సార్?"

"తాజా క్రికెట్ స్కోర్ ఎంతోచెప్పు ముందు."

"భద్రం ? మనం ఇక రాస్తే సయించు కథలే రాయాలి!" అన్నాను.

భద్రం ఆలోచన ఎక్కడుందో మరి, హులిక్కిపడ్డట్టుగా, "ఏంది, గురో ? అన్నాడు.

